సెన్సార్ బోర్డు కార్యాలయం ముందు నిరాహార దీక్ష

సెన్సార్‌బోర్డు ఇటీవల తయారు చేసిన సవరణలకు వ్యతిరేకంగా జూన్ 28వ తేదీన ఒక్కరోజు బొంబాయి కేంద్ర సెన్సార్‌బోర్డు కార్యాలయం యెదుట నిరశన వ్రతం చేబట్టాలని పశ్చిమఇండియా సినిమా ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ పన్నాకపూర్ నిర్ణయించుకొన్నారు.

సెన్సార్ సూత్రాలను కఠినం చేసినందువల్ల చిత్ర నిర్మాణాన్ని బాగా దెబ్బతీస్తున్నది. అందువల్ల ఫీలిం పరిశ్రమలో భారీయెత్తున నిరుద్యోగం ప్రబలిపోతున్నది. ఇందుకు వ్యతిరేకంగా ఆ రోజు నిరాహారదీక్ష పూనాలని శ్రీ కపూర్ నిర్ణయించుకొన్నారు.

ఫీలిం పరిశ్రమకు చెందిన ఉద్యోగులంతా కూడా అదేరోజున ఒక్కరోజు బొంబాయిలో సమ్మెచేయడానికి నిర్ణయించుకొన్నారు.

సెన్సార్ సూత్రాల కాఠిన్యంవల్ల ఫీలిం పరిశ్రమలో పనిచేసే ఉద్యోగులు అనుభవిస్తున్న బాధలను గురించి ప్రధాని నెహ్రూకు నివేదించబోతున్నట్లు కూడా శ్రీ కపూర్ తెలియజేశారు.

జకార్తా చలన చిత్రోత్సవం

ఇండోనీషియా రాజధాని జకార్తాలో భారత ప్రభుత్వ ఆధ్వర్యాన జరుగనున్న భారత చలన చిత్రోత్సవం జూలై 12 నుండి 18 వ తేదీవరకూ జరుగుతుంది.

ఈ సమ్మేళనాన్ని చిత్రోత్సవానికి ఎన్నికైన చిత్ర నిర్మాతలకు, జకార్తాకు ఎన్నికైన కళాకారులకు కేంద్ర సమాచార మంత్రిత్వశాఖ వారు పంపించారు.

చిత్రోత్సవం జకార్తాలో జరుగుతున్న ప్రతి ఇండోనీషియాలోని ముఖ్య నగరాలలోనూ భారత చలనచిత్రాలు ప్రదర్శించబడుతాయి. ఆ పట్టణాల పేర్లు: మెడాన్, బొరాబయా, బాండుంగ్, జోగ్జకార్తా.

ప్రదర్శనకు ఎన్నికైన చిత్రాలు: "నాగ్నీస్ కా సౌంద", "ఛోటీ బహూ", "కల్పన", "నయాదౌర్" (హిందీ), "అపూర్ సంసార్", "కాబూలీ వాలా" (బెంగాలీ). "మిస్సమ్మ" "పెండ్లికి పేరేలా", "పరదేశి", "మిస్సియమ్మ" (తమిళం), "గుప్పెడంత మనసు" (తెలుగు)

బెర్లిన్ ఉత్సవాలకు సత్యజిత్ రాయ్

జూన్ 28 నుండి జూలై 4 వ తేదీ వరకూ బెర్లిన్‌లో జరుగనున్న అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల న్యాయనిర్ణేతలలో ఒకరుగా వ్యవహరించడానికి ప్రముఖ భారతచిత్ర నిర్మాత, దర్శకుడు సత్యజిత్‌రాయ్‌కి ఆహ్వానం వచ్చింది.

ఈ ఆహ్వానాన్ని సత్యజిత్ రాయ్ అంగీకరించారు.

మద్రాసు స్టూడియోల నిస్తబ్ధత

మద్రాసులోని ప్రముఖ చలన చిత్ర నిర్మాతలు, నటీనటులు కొండ ప్రాంతాలకు వేసంగి విడుదలకు సెలవు నందువల్ల స్టూడియోలన్నీ చురుగ్గా పనిచేయడంలేదు.

షూటింగుకు కొండ ప్రాంతాలకు వెళ్ళారు.

శ్రీధర్ నిర్మించుతున్న "తెలుసుకోలావు" చిత్రానికి షూటింగుకై జెమినీ గణేశన్, సావిత్రి, వైజయంతిమాల మొదలైనవారంతా కాశ్మీర్ వెళ్లారు.

గాంధీజీ పైన డాక్యుమెంటరీ

గాంధీజీ జీవిత విశేషాలపైన డాక్యుమెంటరీ చిత్రాన్ని ప్రముఖ చిత్ర నిర్మాత, దర్శకుడు సత్యజిత్‌రాయ్ నిర్మించనున్నట్లు తెలుస్తున్నది.

కలకత్తా నగరంపైన కూడా మరో చిత్రాన్ని సత్యజిత్‌రాయ్ నిర్మించబోతున్నట్లు తెలుస్తున్నది.

ప్రపంచ నాగరికతిమీద కలకత్తా ప్రజల నాగరికత కలుగజేసే ప్రభావాన్ని ఇందులో సత్యజిత్ రాయ్ చిత్రీకరిస్తారని తెలుస్తున్నది.

విడుదల కానున్న చిత్రాలు

విశాలాంధ్రలో విజయవంతంగా నడుస్తున్న "భార్యాభర్తలు" చిత్రం ఇందులో జమున, కన్నాంబ, రమణమూర్తి, రంగారావు, రమణారెడ్డి, నాగయ్య, రాజబాబు నటిస్తున్నారు.

* * *

ఎస్. ఎ. టి. వారి చిత్రాలు

ఎస్. ఏ. టి. వారు నిర్మించుకున్న జానపద చిత్రం 'గులేబకావళి కథ' ఇప్పటికే నాలుగు రీళ్లు పూర్తయింది

ఈ చిత్రం మూడువంతులు పూర్తి అయింతర్వాత "అల్లూరి సీతారామరాజు" చిత్రాన్ని వీరు ప్రారంభిస్తారని తెలుస్తున్నది. ఆతర్వాత శ్రీ రామపట్టాభిషేకం చిత్రాన్ని ప్రారంభిస్తారు.

విజయావారి జగదేకవీరుడు

విజయావారు నిర్మించుతున్న జానపదచిత్రం "జగదేకవీరుడు" పూర్తి అయింది. ఈ చిత్రం జూలై చివరి వారంలోగాని జూలై మొదటి వారంలోగాని విడుదలకావచ్చునని తెలుస్తున్నది. నాయికీ, నాయిక పాత్రలను బి. సరోజాదేవి, యస్. టి. రామారావు గారిలు నిర్వహించుతున్నారు. వీరుగాక పి. యస్. ఆర్., రేలంగి, ముక్కామల, కన్నాంబ, గిరిజ నటిస్తున్నారు.

చిత్రధర్మకుల్లో ప్రముఖులైన కె. వి. రెడ్డి ఈ చిత్రానికి దర్శకత్వం నిర్వహించారు సంగీత దర్శకుడు పెండ్యాల.

* * *

శ్రీ కె. యల్. కె. పిక్చర్స్ అనే కొత్తసంస్థ చిత్రనిర్మాణానికి పూనుకొన్నది. "బహుమానం" అనే చిత్రానికి గోల్డెన్ స్టూడియోలో ప్రారంభోత్సవం జరిగింది. బాలయ్య, రాజనాల, రాజశ్రీ మొదలైన వారు నటిస్తున్నారు. 'నాగలపుర' అనే కొత్త సంగీత దర్శకుడు ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.

* * *

జేకేవీ ఫిలింస్ వారు నిర్మించుతున్న "గుల్లా పెళ్ళి" చిత్రం పూర్తయింది. జూన్ నెలలోనే విడుదలకావచ్చునని తెలుస్తున్నది. కృష్ణమూర్తి, బాలయ్య, రమణారెడ్డి, మిక్కిలినేని, పెరుమాళ్లు, కె.వి.యస్. శర్మ, కృష్ణకుమారి, సూర్యకళ, పార్వతి నటిస్తున్నారు.

సంగీతదర్శకత్వం రమేశ్ నాయుడు, దర్శకత్వం కె. యస్. ప్రకాశరావు నిర్వహిస్తున్నారు.

జెమినీవారి సాంఘిక చిత్రం 'మూంఘట్'లో ఆశాఖీఫ్.

పేకముక్కలు

(4 వ పేజీ తరువాయి)

సరికొత్తపి, అందఁడైనవ వీఁ"

"బసాయీ అక్రమ్‌కి పిచ్చెక్కిస్తుంది లేవే! ఈ సినిమా రెండు రోజు లాడితే నా పేరు మారుపేరు పెట్టుకుంటా! నన్ను 'రాజ్' అని కాదు; 'గరాజ్' అని పిలవండి!" అంది రాజలత.

ఆమాటలువిని మిగతా స్నేహితురాళ్ళిద్దరూ పగలబడి నవ్వారు. "రాజ్ 'గరాజ్!!' భళి. మన రాజాగూడా కవైపోయిందే. "రాజ్ నిజంగానే మేధావి!" అంది రంజన, రాజలత తెలివితేటలకు ముదిసిపోయి.

అక్కడ జనసమ్మర్దం భగ్నింతర్వాత రోలెండు అక్రమ్‌ని ప్రక్కకు పిలచుకెళ్ళి, "మీరు చాలా మంచి సినిమా తీశారు. బ్యూటీఫుల్ సినిమా! ఎక్స్‌క్విజిట్!! నేనది మా హాల్లో వెయ్యాలనుకుంటున్నాను" అన్నాడు.

అక్రమ్ కర్థంకాలేదు. "మెట్రో హాలా?"

రోలెండు ఔనన్నట్టు తలూపాడు.

తను తీసిన 'రైతుబిడ్డ' సినిమా బొంబాయిలో గొప్పదైన మెట్రో థియేటర్లోనా? అక్రమ్ కలలోనూడ ఊహించని విషయం.

అక్రమ్ మాట్లాడక పోవడం చూచి, రోలెండే మాట్లాడ్డం మొదలెట్టాడు: "నేను న్యూయార్క్‌కు రాశి, మా కాంట్రాక్టు ప్రకారం మీ అనుమతి తీసుకోవాలి, విన్నా, అదీ ఫార్మాలిటీకే. అదనాలంగు వారాల గారంటీ యిస్తాను".

మెట్రోలో నాలుగు వారాలా? అక్కడ గొప్పగొప్ప సినిమాలే రెండు వారాలకంటే యెక్కువ ఆడవే! అసలింతవరకక్కడ ఒక్క అమెరికన్ సినిమాలుతప్ప, హిందీ సినిమాలెప్పుడూ ఆడనేలేదే.

అక్రమ్, సింథీసేరుని పిలిచాడు. సెగెటిన్ హాక్కుల్ని ఆసేరు చేతిలో వున్నై.

అక్రమ్, సేరూ, రోలెండూ కాన్ఫరెన్సు మాట్లాడుకుని, కరచాలనాలు చేసుకుని, ఎవరిదారిన వారు వెళ్లిపోయారు.

♦ ♦ ♦

"రోజీ! యిదంతా కలలా వుంది!"

"మనం కెంటనే వెళ్ళి పేకముక్కలు ఆడుదాం!"

డాన్సుచేసే అక్రమ్ ఆగిపోయాడు. ప్రక్కన్న ఇంట "పడండి!" అని హెచ్చరించాడు.

'వాల్‌ట్జ్' డాన్సు జరుగుతోంది. అక్రమ్ వాళ్ళ చూచి, చిరునవ్వుకన్నా, "క్షమించండి" అని, రోజీతో నడుంమీద చెయివేసి డాన్సుధ్యేయంగా మొదలెట్టాడు.

"రోజీ! పరాయి మతంవాణ్ణి పెళ్ళి చేసుకున్నానని తర్వాత బాధపడతావేం?"

"మీరీ నాదీ ఒకటే మతం! ప్రేమ మతం!!" అంది రోజీ

రోజీ మాటలు వినేందుకు అక్రమ్ మళ్ళీ ఆశాడు. ఇంకోజంట విసుక్కుండీసారి. "సారీ!" అంటూ రోజీ చెయ్యి పట్టుకుని, బరబరా డాన్సు హాల్లోంచి బయటకు లాక్కుపోయాడక్రమ్.

"రా, రోజీ! ఇవ్వాళింకో మంచ మైళ్ళమూరం వెళ్లాం!"

"ఎక్కడికి!!"

"యేరోడ్, నాకూ తెలియదు. ఈ ప్రేమపథం ఎక్కడికి తీసుకెళ్తుంది?"

"రా! ఆ నక్షత్రాల్నడుగుదాం!

అని సలహా యిచ్చింది రోజీ.

"పద!" అంటూ రెండు చేతులూ, రోజీ మెడలో వేసి, కళ్ళల్లోకి చూస్తూ "అకాశం!" అన్నాడు అక్రమ్

ప్రక్కగా వెళ్తూన్న పోలీసు, వీళ్లని చూచి, ఆగి "యేం? చేస్తుగావుందా?" అన్నాడు.

"ఊఁ! ఘత్తెక్కింది!" అన్నాడు అక్రమ్.

"ఏం తాగావ్? సారా?"

"కాదు!"

"హ్విస్కీయా?"

"ఊఁ హూఁ!"

"మరి?"

"ప్రేమ!!"

పోలీసు నవ్వాడు. "క్రేజీవాడ? వొద్దు; గీదవాడ వొద్దు! ఎందుకు చెడిపోతావ్ గాని, వచ్చి మా పోలీసుల్లో చేరు."

"ఎందుకూ?"

"ఎందుకూ!? అప్పుడిప్పుడ్నీ చురిచి పోతావ్! నేనూ క్రేజీగానే పెళ్లి చేసుకున్నాను. తర్వాత పోలీసుల్లో చేరాను. ఇప్పుడు జీతం డెబ్బయైదు రూపాయలు ఏడుగురు పిల్లలూ, ఒక పెళ్ళాంవూఁ. ప్రేమఁ దాని దాన్నది పోయిందా!" అంటూ తన దారిన తా వెళ్ళిపోయాడా పోలీసు.

"ఇంటికెళ్ళి పోదాం పద!! రోజీ" అన్నాడు అక్రమ్, దీర్ఘంగా నిట్టూర్చి

♦ ♦ ♦

పట్టణంలో పెద్దచలన చిత్రోత్సవం జరుగుతోంది ఈ వుత్సవానికి భారత ప్రభుత్వం సినిమాశాఖ ఆధ్వర్యం ఏర్పాటుచేసింది. విభిన్న శాఖల వుత్తమ చలనచిత్రాలన్నీ ప్రదర్శింపబడుతూనై. అమెరికన్, రష్యన్, ఇంగ్లీష్, జపానీ, ఇటాలియన్, ఫ్రెంచ్, జెకోస్లావేకియా. ప్రాన్సు దేశాల వుత్తమ చిత్రాలన్నీ ప్రదర్శిస్తూన్నారు.

భారతదేశంలో ప్రప్రథమంగా జరిగిన అంతర్జాతీయ చలనచిత్రోత్సవం యిదే. పుడోవ్‌కిన్, పెర్ల్ బాక్, ఫ్రాంక్ కాప్రాల చిత్రాలుచూచి జనం ఎంతో మెచ్చుకున్నారు. ఇటాలియన్ నవ్యవాస్తవిక చిత్రాలూ, జెకోస్లావేకియా బొమ్మలాటలూ అందరినచ్చినై. ఫ్రాన్సుదేశంలో సినిమాల సంభాషణలూ, వైనా సినిమాలు తీసిన తీయా బావున్నయ్యాయన్నారు.

ప్రతి దేశమూ ఒక్కో ప్రతినిధి వర్గాన్ని పంపింది. ఆ ప్రతినిధివర్గాలన్నిటికీ భారతదేశం తరపున, భారతీయ ప్రజ తరపున సన్మానాలు జరిగినై.

అక్రమ్ ఆకళ్ళ, ఎక్సైటెడ్ థియేటర్లో రష్యన్ ప్రతినిధివర్గానికి జరిగిన సన్మానానికెళ్ళి వచ్చాడు. ఆ సన్మానానికి యిసుకేస్తే రాలకుండా వచ్చిన జనాన్ని గురించీ, ఆ సన్మానసభలో ప్రధాని నెహ్రూ యిచ్చిన వుపన్యాసాన్ని గురించీ అందర్నీ కూర్చోబెట్టి చెబుతున్నాడు.

రజియా, అక్రమ్ చెప్పేమాటలు ఎంతో శ్రద్ధగా వింటూ కూర్చుంది. 'రైతుబిడ్డ' సినిమా ప్రారంభమైనదగ్గర్నుంచీ రజియా పూనికి తీసుకున్నదుకు వీల్లేకుండావుంది. ఒకవైపు అక్రమ్‌కు ఫ్రీస్టైల్‌గా పనీ, మరోవైపు స్త్రీపాత్రధారిణు లందర్నికీ మేకప్ వేయాడం.

"రాత్రిం బగళ్లూ కష్టపడినా! కాస్సేపటూ యిటూ పీకారువైనా బయట్దేరరాదే?" అనడిగింది రజియా, ఒకరోజు.

"పీకారా? నాకు పీకారు కెళ్ళ బుద్ధిపుట్టడంలేదు" అంది రజియా.

"అందుకని యీ పనిలోబడి అన్నీ మరిచిపోదామనుకుంటున్నావా?"

"మరిచిపోదామనేఁదేఁకాదు; ఈ సినీమా పనంటే యిష్టంగావుంది; నేర్చుకుందామనేఁ.."

"నేర్చుకునే? ఆడదానివి నువ్వు డైరెక్టర్ వౌతావా?"

"యేఁ? ఆడది సినీమా డైరెక్టర్ కాకూడదనెక్కడైనా రాశుందా?"

రజియా నవ్వింది: "రాశిలేదు కాని; నువ్వింత కష్టపడి పనెందుకు చేస్తున్నావో నేచెప్పనా?.... నువ్వద్దానన్నా యరుపురాని మనిషిని మరచిపోదామని.... కాదూ?"

రజియా కాస్సేపు మాట్లాడలేదు. రజియా అన్నమాటఎంతవరకు నిజమనీ తనను తానే ప్రశ్నించుకుంటూన్నట్టుంది. చివరకు "నువ్వన్నదీ నిజమే రజియా! ఆనందని మరచిపోలేకుండా వున్నమాట నిజమే కాని, యీపనిట్లా రాత్రింబగళ్ళు చెయ్యడానికి కారణ మదికాదు; అదీ కారణమేననుకో కొంత వరకు. అంతకంటే పెద్ద కారణం యింకొకటుంది. ఈ పనంటే నాకు చుంచి అభిరుచి యేర్పడింది. మనవాళ్ళంతా వూరికే రంగురంగు చీరలు కట్టుకుని, ముఖానికింతరంగురాసుకుని, యీ మూలనుంచామూలకి తిరగటమేతప్ప, ఇరవైసాలగ్గంటలూ యీ సినీమాలమీద బతికేవాళ్ళు, ఇందులోవున్న కష్టనష్టాలూ, సమస్యలూ, వాటిని పరిష్కరించడంవూఁ తెలుసుకోలేకపోతే లాభంలేదని గుర్తించక పోతే యెట్లాచెప్పు? ఎంతసేపూ పూటకు గెస్సుడైపోతుందీ, యిళ్ళ కెళ్ళడు పోతాం అనే రంధే బతే ఎట్లాచెప్పా? ఈ యింటిరంధితోనే మన బ్రదుకులు తెల్లవారిపోతూన్నై" అంది.

"అని వూరుకుంది. తన జన్మలో ఎన్నడూ, యిన్ని విషయాలిలా, గుక్కతిప్పకుండా, వీకురువెట్టి యెరగదు. రజియా నోరు తెరుచుకుని వింటూంది.

"నీ దుంపతెగ! ఇన్ని విషయాలు యెప్పుడు తెలుసుకున్నావే" అంది రజియా. రజియా గూడా 'రైతుబిడ్డ'లో పనిచేసింది కాని, రఫియాలా అన్నీ కనుటూ నేర్చుకోలేదు.

"రోజీ అంతే. చేసేపని తక్కువ; కళ్ళప్పగించీ అక్రమ్‌నిచూస్తూ కూర్చోవడం ఎక్కువ. అక్రమ్ దగ్గరకూర్చోవాలు, వళ్ళంతా కళ్లు చేసుకుని చూసేవత్తిన్. రఫియా అదంతాచూచి కుందలిస్తూండేది. రోజీ సిగ్గుపడిపోయేది. ఆ సిగ్గు ఆ నిమిషంవరకే. మరుక్షణం మళ్లీ మామూలే. మంద పింపుల బుళాలూ, సిగ్గుదొంతరల తెరలూ ప్రేమ సంతకాలం దాచిపెట్టగలవు?

అక్రమ్‌వంక రోజీ చూచి తీసుచూచి నప్పుడల్లా రఫియాకి ఆనందం గుర్తుకొచ్చేస్తుంది. ఆనంద్ మూర్తి కళ్ళకు కట్టినట్టు కనిపించుట కనిపించేది. మళ్ళీ అంతిలోనే పెదవులు బిగియకొని తిన పనిలో తాను నిమగ్నం అపోయేది రఫియా.

ఇవ్వాళ అక్రమ్ ఆ ఎక్సైటెడ్ సభ సంగతి చెప్పుకుపోతూంటే, రఫియాకు ఆ సన్నివేశాన్ని ప్రోగ్రాం, సంగతి గుర్తుకొచ్చింది. బోంబే శాంతిసంఘం, సిరిమల్లాళ, కరపత్ర, సెంట్రల్ స్టూడియోలూ, ఇవి కేవ ప్రతినిధి వర్గాలన్నిటికీ విందు యేర్పాటు చేశారు. ఆ బాధ్యతంతా అక్రమ్ కప్పగించారు.

"ఇవ్వాళ్టికి కబుర్లు చాల్లే. రేపటి విందు సంగతేదైనా ఆలోచించారా అసలు?" అనడిగింది రఫియా, అక్రమ్‌ని.

అక్రమ్ జవాబు చెప్పకముందే, "ఈ విందు కెంతమందన్నా హ్వానిస్తున్నారు?" అనడిగాడు జ్యోతిష్.

"అందర్నీ!" అన్నాడు అక్రమ్.

"ఎమోషనల్‌ని గూడానా?"

"వాళ్ళేమిటీ, యేఁ?"

"యేఁ, యేఁవిటి? ఎక్కడికెళ్తే అక్కడ యుద్ధం మొదలు పెడతారు వాళ్ళు; కారియాలూ అంతే; ఇంకోవైపు కాలాలూ అంతే, పాకిస్థానీలూ అంతే, జపాన్‌లూ అంతే. ఫ్రాన్సులూ, పనిపిక్కులూ, ఇటలీలూ, ఇంగ్లండులూ ఎక్కడుంటే అక్కడల్లా ఇమేజ్‌కన్లూ, యుద్ధ విమానస్థావరాలు, యాటంబాంబులూ పెట్టుకొచ్చుంటారు; వాళ్లెందుకూ పిలవటం?" అంటూ తేచాడు సత్యజిత్.

"నిజఁవే సత్యజిత్‌నన్నదీ కాదనడానికి వీల్లేదు. మనం అరిచే విందు శాంతిసంఘం తరపున. ఈ యుద్ధోన్మాదులెందు కాహ్వానించాలీ అక్కడికి?" అన్నాడు జ్యోతిష్.

"అమెరికన్లందరూ యుద్ధోన్మాదులే నని కోరడం పొరబాటని నా వుద్దేశం" అన్నాడు అక్రమ్; "ఎవరో ఒకరు యుద్ధోన్మాది కావొచ్చు; కదిసుంది కావొచ్చు; పదిశేలుంది కావొచ్చు కాని, పదిలోట్లమంది యుద్ధోన్మాదులే నంటే నేనన్నుమ్నా, నమ్మను; అది నిజం వూఁ కాదు. అక్కడా పట్టణాల్లోనూ, పల్లెల్లోనూ మనలాంటి ప్రజలు కోట్లాది వున్నారు. వాళ్లకూ ఇష్టున్నవి, పిల్లలున్నారు, తండ్రులున్నారు, అన్నదమ్ములు న్నారు, అక్కచెల్లెళ్ళున్నారు వాళ్లూ తరుచు నెత్తిమీద యాటంబాంబు పేళ్ళాడుతూన్నదని భయపడుతూనే వుంటారు. యుద్ధం అంటూ వస్తే, ఆ యాటంబాంబులు తరుమితే పడ్డామనీ, తాము సర్వనాశనం పోతామనీ వాళ్లూ భయపడ్డంలేదనా మీ వుద్దేశం? ఎట్లా గోట్లా యీ యుద్ధ ప్రమాదం రాకుండా చెయ్యి భగవంతుడా అని వాళ్ళూ ప్రార్థిస్తూపోతేమాత్రం, లోలోనైనా ప్రార్థించుకుంటూ వుండరనా మీ వుద్దేశం!.... నేన్నమ్మను!.... ప్రభుత్వాలు చెడ్డవి కావొచ్చు; సాంఘిక సిద్ధాంతాలు చెడ్డవి కావొచ్చు; ఆర్థిక వ్యవస్థలు చెడ్డవి కావొచ్చు. కాని, అంతిమాత్రాన ప్రజలంతా చెడ్డవాళ్ళే కావొచ్చు నని కోవడం పెద్ద పొరపాటు."

ఇదంతా వింటూంటే, సత్యజిత్‌కి కారం రాసుకున్నట్టుంది: "నీ ఫిలాసఫీ యేదిటో నా కర్థం కావడంలేదు. పత్రికలు చదవడంలో నువ్వు? ఏ రోజు చూచినా, ఎడిటోరియల్ ఒక అమెరికన్ జెనరల్, అడ్మిరల్ మాకు యాటంబాంబుంది జాగ్రత్తంటూ రుమడిపిస్తూ వుపన్యాసాలివ్వటం కేవ నా యెదుట ప్రపంచ పంతటా వాళ్ల కొమ్ములా ఎక్కడుకున్నాయా? వాళ్ళ కెన్నడు పిచ్చి పట్టకుంది వాళ్ళకి; వాళ్ళకి కజ్జాకోరులు. వాళ్ళ సంగతి నాకెందుకు చెబుతావ్ గాని, నామాట విని వాళ్ళని పిలవడం మానెయ్యి!" అన్నాడు.

"నువ్వేమో వాళ్లు కజ్జాకోరులంటావు; వాళ్ళెవరో అన్నింటికీ కారణం కమ్యూనిజం అంటారు. ఇకి సమస్యల్లా పరిష్కారంఅయ్యేట్టు? అనడిగాడు అక్రమ్.

"ఎట్లాగా? యాటంబాంబు వేస్తేసరి!" అన్నాడు మరాఠీ.

అక్రమ్ నవ్వాడు. "అందర్నీ ఒక పోటికి చెయ్యాలి. ఉడుగాభక్తి కేసు వాళ్ళందర్నీ విందు కాహ్వానిస్తాను!"

"పిలిచినా వాళ్ళొస్తారని నాకే బోలెడు నమ్మకంలేదు. మనవాళ్ళే అక్రమ్‌వాళ్ళు పట్టుకొస్తారేమో. ప్రచ్ఛన్నయుద్ధ వాతావరణం యింత దట్టంగా వుంటే అమెరికన్లు వొస్తారంటావా?" అంటూ సందేహం కెలిబుచ్చాడు జ్యోతిష్.

"వస్తే వస్తారు; లేకుంటేలేదు. నేను మాత్రం ఆహ్వానిస్తాను" అన్నాడక్రమ్, ఆఖరి మాటగా.

* * *

శాంతి సంఘం సినీశాఖ యేర్పాటు చేసిన విందు బ్రహ్మాండంగా జరిగింది. అమెరికన్లూ, బ్రిటిష్‌వాళ్ళూ, కెనెడియన్లూ, ఫ్రెంచివాళ్ళూ, ఇటాలియన్లూ, అందరూ తన్చాక రష్యా, చైనా, జెకోస్లావేకియా ప్రతినిధులంతా వచ్చారు. ఫ్రాంక్ కాప్రా, పుడోవ్‌కిన్, ఫ్రెంచిడైరక్టర్లూ, ఇటాలియన్ కామెరామన్‌లూ, అన్నిదేశాల సినీ నిర్మాతలూ, కార్యకర్తలూ, కళాకారులూ, నటీనటులూ, సాంకేతిక నిపుణులూ వచ్చారు.

సెంట్రల్ స్టూడియో కాండో బ్లోరంతా కిటకిటలాడిపోయింది. అలంకరణంగా మామూలు హిందూస్థానీ పద్ధతిలో జరిగింది భోజనాలు శేవు; కుర్చీలుశేవు; బల్లలుశేవు నేల మీద మెత్తని తివాసీలు పరిచారు. మల్లెపువ్వుల్లాంటి తెల్లనీ దిళ్ళుశేశారు. ప్రొజెక్టరు శేశాలు వాళ్ళంతా ఆ తివాసీలమీద చతికిలబడి, హాయిగా ఆ దిళ్ళకానుకుని కూర్చున్నారు. భారతీయ కళాకారుల సాంస్కృతిక ప్రదర్శన లన్నిటినీ శ్రద్ధగా చూశారు. ప్రదర్శన బాగున్నదనుకున్నప్పుడు చప్పట్లు బాధపడుపూర్వకంగా చప్పట్లు కొట్టి అభినందించారు; మరీ బాగున్నప్పుడు 'బ్రవో! బ్రవో!! అంటూ అరుపులు ప్రదర్శించేవరకూ పట్టుబట్టారు.... ...

ఇక్కడిలా వుంది. బయటి ప్రపంచంలో—

ప్రచ్ఛన్నయుద్ధం జరుగుతూనే వుంది. విశ్వవినాశన హోమానికి సన్నాహాలు జరుగుతూనే వున్నాయి. కొరియాలో మేధరైతుల గుడిసెలమీద బిమానాలు అగ్ని వర్షం కురిపిస్తూనే వున్నై.

కాని—

ఈ బోంబేలో, ఈ స్టూడియోలో, ఈ హాలులో ఎంత ప్రశాంతి! ఎంత విశ్రాంతి! ఎంత ఆనందం! ఎంత విశ్వత్యం! ఎంత ఆత్మవిశ్వాసం!

పాటలు, నాట్యాలు, నవ్వులు, చప్పట్లు, కరస్పర్శలు, స్నేహం, మైత్రి, మానవత్వం!

ఎన్ని దేశాల ప్రతినిధులు! ఎన్ని రంగుల జాతులు!!

మూంగా వున్నప్పుడొక్కర్ని తలచుకుని వొకరు అనుకోవడం, నవ్వుకోవడం, ఈ హాలులో కొచ్చిన ప్రతినిధులూనూ; ఒకరి వొకరు చూచుకోకుండానే కయ్యానికి కాలుదువ్వాలనుకున్న వాళ్ళే!

బహుశా యీ హాలులోకి ఆ క్రోధాన్ని, కార్పణ్యాన్ని కెంటబెట్టుకునే వొచ్చుంటారు.

కాని—

హాలులోకి అడుగుపెట్టింతర్వాత: ఒకరినొకరు చూచుకున్నారు. అందరకూ కనులకు కప్పుకున్న పొరలు తొలగిపోయాయి. అందరూ ఒకే పాటను విని ఆనందించగలరు. అందరూ ఒకే నాట్యానికి తాళం వేయగలరు. హాస్యాన్నవిని అందరూ నవ్వగలరు.

వాళ్లంతరూ మానవులే!

అంతా ఒకే హాలులో అరకిలోమీటరు లేకుండా ఆనందిస్తూ కూర్చున్నారు!!

ఆ హాలులోపల అలా కూర్చోగలిగినవాళ్ళు, హాలుబయట మాత్రం ఎందుకు పడలేరూ అలా? ఇక్కడింతసేపిలా వున్నవాళ్ళు, కొన్నేళ్ళపాటు, కొన్ని శతాబ్దాలపాటు ఎందుకుండలేరూ ఇలాగే?

ఒక్కవుడు మానవుడు కారణమిని చూచి జడుసుకున్నాడు.

కటిక చీకటినిచూచి భయపడ్డాడు ఉరుములు విని వులిక్కిపడ్డాడు.

కా.—

ఇవ్వాడా జడుపూ, భయమూ, వులికిపాటూలేవే!

అలాగే—

యుద్ధంఅంటే పున్నభయాన్ని మానవుల మనసుల్లోంచి బయటికి నెట్టివేయలేవూ?

సాధ్యమే!

ఆ మాటే, అందరూ తిరిగి యింటికి వెళ్ళిపోయ్యేవుడు రఫియాతోనూ, జశ్వంత్‌తోనూ అన్నాడు అక్రమ్; "ఇది చారిత్రాత్మకమైన రోజు!"

తెల్లవారు ఝామున నాలుగు గంటలయింది. ముగ్గురూ గ్రాంటు రోడ్డు వంతెన మీద నిలబడి నాలుగు వైపులా చూచింది రఫియా.

సముద్రంమీద నుంచి చల్లనిగాలి వీస్తోంది.

తూర్పున అరుణరేఖలు రూపులు దిద్దుకుంటూనై.

వంతెన క్రిందినుంచి తలుపేస్తూ రైల్లు దూసుకుపోయింది.

[శేషం]

ఆక్షర తూణీరం

(4 వ పేజీ తరువాయి)

కానక్కర్లేదు. నాజూకుశోకం నిరాశను నట్టూర్చడం, వర్తమాన వాస్తవాన్ని పోకార్చడమే నవాలి. ఆంధ్రకవి లోకంలో, దీని కాయనీడ అప్పుడప్పుడూ వ్యాపిస్తూ ఉన్నది. ఇది ఒక విధంగా 'సవీకరి' అనిపించుకోంటున్నది మౌలిక సమస్యలపట్ల అసహనమై అవగాహన ఫలితంగా ఏర్పడిన తూర్పీంభావం, కవిత్వానికేమాగాని, సంఘానికి శ్రేయస్కరంకాదు. అందు చేతనే, తిధులనుగురించి, పక్షాలను గురించి, అసంతృప్తి తరచుగ ఏర్పడింది. 'సినీవాలి' కావ్య వాఙ్మయ రచనకి సూచనలు 'స్వమేవాహం'లోకూడా కన్పిస్తాయి. ఇవి,'సినీవాలి'నిచూద్దాం.

||

స్వీకారం

మా ఘంటం

(సాంఘిక నవల)

రచన: శ్రీ పుల్లాభొట్ల వెంకటేశ్వర్లు

ప్రచురణ: విజ్ఞా ప్రచురణ, ఖర్మం

వెల: మూడు రూపాయలు

పోలియో-దాని నివారణ

రచన: డాక్టరు త్రిపురనేని వెంకటేశ్వరరావు, యం. బి. బి. యస్., జనోదయ పబ్లిషర్స్, విజయవాడ-3.

వెల: రు. 0.60

చిత్రరంగాలు

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

"చిత్ర జగత్తు"లో సినిమాల విమర్శంలేకపోవటం మేమిటని కొందరు ఆక్షేపిస్తున్నారు. అందుచేత ఈ వారం సినిమాలను గురించి రాస్తాను.

సినిమాలు రెండురకాలు - సత్యజిత్ రాయ్ తీసే సినిమాలూ, ఇతర సినిమాలూ సత్యజిత్ రాయ్ తీసే సినిమాలకు మామూలు సినిమాల నిబంధనలు వర్తించవు. మామూలు సినిమాలలో స్టార్లుండాలి, ఫైటింగు ఫైటులుండాలి, బ్రహ్మాండంగా సెట్టింగులుండాలి, డ్యాన్సులుండాలి, కథ ఉండాలీ ఉండొచ్చు, పాత్ర పోషణ ఉండొచ్చు. కథా-తాలూ ఎవరికీ పాత్రలనువారు ఉజ్జాయింపుగా నిర్వహించేస్తారు. (ఘనా: కవిగాడు రచించిన పాత్రకి పోషిస్తాను అని కంకణం కట్టుకునే వాడికి తారత్వం లేదు తారలు స్వయం ప్రకాశంకలవు; పైపంచి వచ్చే ప్రకాశంలో వెనకే బ్రకాశాలూ, ఉపప్రకాశాలూనూ. వాటికళలు ఒకప్పుడు క్షీణిస్తాయి)

సత్యజిత్‌రాయ్ వంటివాడికి విధిగా కథ ఉండదు. కథఅంటే ప్లాట్రిలుంటాయి. వాటికి మనస్తత్వాలుంటాయి. క్షేత్రకులకు పాత్రలుకనిపించాలిగాని నటులు కనిపించకూడదు. అందుకని పాత్రోచితంగా ఉండేటట్టు గానే నటులను ఎన్నుకోవాలి. వారి నటనానుభవం గురించిగాని, నటనా సామర్థ్యం గురించిగాని రాయ్‌కి విచారం ఉన్నట్టు కనబడదు. నటుడు గాని, నటి గాని తాను ధరించే పాత్రకు సరిపోయినా మిగిలినదంతా డైరక్టరు చేతిలోఉందని రాయ్ నమ్మకంలాగుంది.

రాయ్‌కి నున్న శేళాలను సాధదిమ్యటం కూడా తేలికే. మామూలు డైరెక్టర్లు వాడినంత సంభాషణవాడడు. ఇతరులు వందలేసి అనుగులతో చెప్పే దాన్ని అతను కొద్దిఅనుగులలో చెప్పేస్తాడు. ఉదాహరణకు "అపరాజితి"లో తన తల్లి పోయిందని అపూ తెలుసుకోవటానికి ఘటాశ్రాద్ధం చేయించి కన్నుతున్న మనిషి కనిపించటంమాత్రమే

మామూలు సినిమా వ్యాపారస్తుల దృష్టిలో రాయ్ ఇంకో పెద్దపొరపాటు చేస్తున